విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య

www.suryaa.news



# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

25-1-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 143

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





## సింగరేణి ఆస్తుల పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

- తెలంగాణ ఆస్తుల రక్షణ నా బాధ్యత
- మందుటెండల్లో పాదయాత్ర - సింగరేణిపై ప్రత్యక్ష పర్యవేక్షణ
- బొగ్గుతోనే కాదు - కీలక ఖనిజాల మైనింగ్ దిశగా అడుగులు
- తప్పుడు కథనాలపై ఘాటు హెచ్చరిక
- టెండర్లలో పారదర్శకత - వాస్తవాలు ప్రజల ముందే

తెలంగాణ రాష్ట్ర ఆస్తుల పరిరక్షణ తన బాధ్యత అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సింగరేణి బొగ్గు గనుల చుట్టూ జరుగుతున్న రాజకీయ దుష్ప్రచారాలు, తప్పుడు కథనాలపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థను బలపరచడం, రాష్ట్రానికి లాభదాయకంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. సింగరేణి ప్రాంతంలో మందుటెండల్లో పాదయాత్ర చేసి పరిస్థితులను స్వయంగా పరిశీలించానని భట్టి గుర్తు చేశారు. నాణ్యమైన బొగ్గు గనులు సింగరేణి సంస్థకు దక్కేలా కృషి చేస్తున్నామని, సంస్థను కేవలం బొగ్గుకే పరిమితం చేయకుండా కీలక ఖనిజాల మైనింగ్ వైపు విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు కీలక నిర్ణయమని ఆయన అన్నారు. తన పరువు, ప్రతిష్టను దెబ్బతీసేలా కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు కథనాలు రాస్తున్నారని భట్టి తీవ్రంగా మండిపడ్డారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజాజీవితంలో సంపాదించుకున్న ప్రతిష్టను ఒక్క కథనంతో మసకబార్చాలని చూస్తే తాను ఊరుకోనని హెచ్చరించారు. ఇప్పటికైనా వాస్తవాలను తెలుసుకుని తప్పు ఒప్పుకుంటారని ఆశిస్తున్నానని వ్యాఖ్యానించారు.

- మిగతా 2వ పేజీలో

## క్రెడిట్ చోరీ అనేవారికి ఏం క్రెడిట్ ఉంది?




- నరకాసురుడి లాంటి వ్యక్తి మళ్లీ వస్తే రాష్ట్రం నాశనమవుతుందన్న చంద్రబాబు
- ల్యాండ్ టైట్లింగ్ లాంటి దుర్మార్గపు చట్టాన్ని రద్దు చేశామని వెల్లడి
- ప్రజల భూములకు రాజముద్రతో భద్రత కల్పించామన్న ముఖ్యమంత్రి
- గత ఐదేళ్ల రాక్షస పాలనలో రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారని విమర్శ

గత ఐదేళ్ల రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి లభించిందని, ఈ కాలంలో రాష్ట్రం అన్ని విధాలుగా అతలాకుతలమైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా చేసిన గత ప్రభుత్వానికి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. నగరిలో జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో ప్రజలు అఖండ విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు. "గత ఐదేళ్లలో రాక్షస పాలన వల్ల రాష్ట్రం అతలాకుతలమైంది. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా చేశారు. నన్ను అక్రమంగా అరెస్ట్ చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాం. 94 శాతం స్ట్రైక్ రేటుతో విజయం

మిగతా 2లో

## టీ-హబ్ స్టార్టప్‌లకే పరిమితం



- ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు
- టీ-హబ్ పాత్రపై స్పష్టత
- అద్దె కార్యాలయాల తరలింపుపై స్పందన
- ఇతర ప్రభుత్వ భవనాలకు కార్యాలయాల మార్పు
- ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్‌కే టీ-హబ్
- స్టార్టప్ ఎకోసిస్టమ్ బలోపేతమే లక్ష్యం

టీ-హబ్‌ను స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను స్పష్టంగా ఆదేశించారు. అద్దె భవనాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ కార్యాలయాలను టీ-హబ్‌కు తరలించాలన్న వార్తలు వెలువడడంతో ముఖ్యమంత్రి వెంటనే స్పందించారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి, ఈ అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో ఫోన్‌లో చర్చించి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. టీ-హబ్ తెలంగాణ రాష్ట్రానికి ప్రతిష్ఠాత్మకమైన ఇన్నోవేషన్ వేదికగా, స్టార్టప్‌లకు కేంద్రంగా ఏర్పాటు చేసిన సంస్థ అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. యువ ఆలోచనలకు ప్రోత్సాహం ఇచ్చే వేదికగా, కొత్త ఆవిష్కరణలకు ఊతమిచ్చే కేంద్రంగా టీ-హబ్‌ను తీర్చిదిద్దామని తెలిపారు. అలాంటి కీలకమైన సంస్థలో

మిగతా 2లో



### అమరావతి ఒక నమ్మకం...

- అమరావతి కేవలం నిర్మాణం కాదని, అదొక నమ్మకమని చెప్పిన లోకేశ్
- అమరావతిపై గ్రౌండ్ రిపోర్ట్ ప్రసారం చేసిన సీఎన్ఎన్‌కు ప్రశంసలు
- అన్ని కోణాలను చూపించారంటూ జర్నలిస్ట్ రోహిణి స్వామికి అభినందనలు
- రైతుల కష్టాలు, గృహ సముదాయాలను కథనంలో చూపించారని వెల్లడి
- ఏపీ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అమరావతి ప్రతిరూపమని వ్యాఖ్య

## భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా దూసుకెళ్తోంది



- ప్రపంచంలోనే అత్యధిక యువత భారత్‌లోనే
- యువతకు అవకాశాలే ప్రభుత్వ లక్ష్యం
- రోజ్‌గార్ మేళా బలమైన వేదికగా మారింది
- అంతర్జాతీయ ఒప్పందాలతో కొత్త అవకాశాలు
- సంస్కరణల దిశగా భారత్ వేగవంతం



## 28 నుంచి బడ్జెట్ సెషన్

### 27న అఖిలపక్ష భేటీ

న్యూఢిల్లీ: జనవరి 28వ తేదీ నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కావాల్సి ఉండగా, కేంద్ర ప్రభుత్వం ఒక రోజు ముందుగా 27వ తేదీన అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సమావేశంలో ఎజెండాతోపాటు ఇతర అంశాలు చర్చకు రానున్నాయి. పార్లమెంట్ హౌస్

## 28 నుంచి బడ్జెట్ సెషన్ 27న అఖిలపక్ష భేటీ

అనెక్స్‌లోని కమిటీ మెయిన్ రూంలో 27వ తేదీ ఉదయం 11 గంటలకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అధ్యక్షతన అఖిల పక్ష సమావేశం జరుగనుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. యూపీయే హయాంలో తీసుకువచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థాయిలో కేంద్రం ఇటీవల తీసుకువచ్చిన వీబీ గ్రామీణ్ చట్టానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష కాంగ్రెస్ ఒక వైపు దేశ వ్యాప్త ఆందోళనలు కొనసాగిస్తుండగా, మరో వైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు కుదేలైన వేళ పార్లమెంట్ సెషన్ మొదలవుతుండటం గమనార్హం. ఈ నెల 28వ తేదీన ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంతో సెషన్ ప్రారంభం కానుంది. పార్లమెంట్ చరిత్రలోనే అత్యంత అరుదుగా ఫిబ్రవరి ఒకటో తేదీ, ఆదివారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుండటం తెల్సిందే.

## అమరావతి ఒక నమ్మకం...

రాష్ట్ర రాజధాని అమరావతి కేవలం ఓ నిర్మాణ గాథ కాదని, అదొక నమ్మకమని ఏపీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. అమరావతిపై ప్రముఖ జాతీయ మీడియా సంస్థ సీఎన్ఎన్-న్యూస్18 ప్రసారం చేసిన ప్రత్యేక కథనాన్ని ఆయన ప్రశంసించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ చేశారు. కృష్ణా నది ఒడ్డున సుస్థిరమైన, ప్రజాకేంద్రీకృత, పచ్చని, ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దాలనేది తమ దార్శనికత అని లోకేశ్ పేర్కొన్నారు. అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు, అలాగే ఈ ప్రాంత రైతుల కలలకు ప్రతిరూపమని ఆయన అభివర్ణించారు. అమరావతికి సంబంధించిన అన్ని కోణాలను తమ గ్రౌండ్ రిపోర్ట్ ద్వారా వాస్తవాలను వెలుగులోకి తెచ్చినందుకు సీఎన్ఎన్-న్యూస్18 బృందానికి, జర్నలిస్ట్ రోహిణి స్వామికి లోకేశ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## సింగరేణి ఆస్తుల పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

టెండర్ల వ్యవహారంలో కూడా స్పష్టత ఇచ్చారు. సైట్ విజిట్ అనే నిబంధన దేశంలో ఎక్కడా లేదన్నట్లు దుష్ప్రచారం చేశారని, ఒక పత్రిక దురుద్దేశంతో రాసిన కథనం ఆధారంగా ఒక రాజకీయ నేత లేఖ రాశారని తెలిపారు. టెండర్లు రద్దు చేయకపోతే ప్రజల్లో అపోహలు పెరిగే ప్రమాదం ఉందని భావించి తక్షణమే రద్దుకు ఆదేశించానని వివరించారు. ఇది పారదర్శకతను కాపాడేందుకే తీసుకున్న నిర్ణయమని చెప్పారు. మైనింగ్ సంస్థల్లో వాహనాలు నడుపుతున్న వారికి డీజిల్‌పై పన్ను మినహాయింపు దేశంలో ఎక్కడా లేదని భట్టి స్పష్టం చేశారు. డీజిల్ చోరీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌కు సంబంధించిన టెండర్లు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పిలిచారని గుర్తు చేశారు. సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగితే, అందులో 20 టెండర్లు బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని భట్టి వివరించారు. సృజన్‌రెడ్డి మామ ఉపేందర్‌రెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకున్నది కూడా వారేనని, కాంట్రాక్టుల ఆశ చూపి కందాల ఉపేందర్‌రెడ్డిని బీఆర్ఎస్‌లోకి తీసుకున్నారని తెలిపారు. ఈ వాస్తవాలను పక్కనపెట్టి ప్రస్తుతం ప్రభుత్వంపై నిందలు మోపడం సరికాదన్నారు. సృజన్‌రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టంగా చెప్పారు. కల్యాణఖని ఓపెన్ టెండర్ దక్కించుకున్నది ఆర్. విద్యాసాగర్‌రావు సంస్థ అని, ఆర్‌జీ ఓసీ-2 టెండర్ దక్కించుకున్నది సీ-5 ఇంజినీరింగ్ సంస్థ అని వివరించారు. ఆ సంస్థ డైరెక్టర్లు నిశాంత్‌రావు, మదన్‌మోహన్‌రావు బీఆర్ఎస్ నేతల బంధువులేనని తెలిపారు. అలాగే ఎస్ఆర్‌పీ ఓపీ-2 టెండర్ దక్కించుకున్నది హర్ష కంపెనీ అని, తమ ప్రభుత్వ హయాంలో వేసిన ఐదు టెండర్లలో నాలుగు టెండర్లు బీఆర్ఎస్ నేతలే దక్కించుకున్నారని భట్టి స్పష్టం చేశారు. ఇది పారదర్శక టెండర్లకు నిదర్శనమని, ప్రభుత్వంలో ఎలాంటి పక్షపాతం లేకుండా విధివిధానాలు పాటిస్తున్నామని ఆయన అన్నారు. అందుకే బీఆర్ఎస్ నేతలకూ టెండర్లు దక్కగలిగాయని పేర్కొన్నారు.


## భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా దూసుకెళ్తోంది

భారతదేశం వేగంగా సంస్కరణల బాటలో దూసుకెళ్తోందని, దేశం ఒక లి“సంస్కరణల ఎక్స్‌ప్రెస్”లిగా ఎదుగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం భారత్ అని ఆయన స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా 45 కేంద్రాల్లో నిర్వహించిన 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ప్రధాని వర్చువల్‌గా పాల్గొని యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, వారి శక్తి, సామర్థ్యాలే దేశ అభివృద్ధికి పునాదులని అన్నారు. యువతకు సరైన అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రభుత్వం సంస్కరణలను వేగవంతం చేస్తూ, కొత్త విధానాలను అమలు చేస్తోందని తెలిపారు. భారత్ నేడు ఆర్థిక, పారిశ్రామిక, సాంకేతిక రంగాల్లో వేగంగా ముందుకు వెళ్తోందని మోదీ అన్నారు. ఈ మార్పులకు అనుగుణంగా యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. ముఖ్యంగా వివిధ దేశాలతో వాణిజ్య, మొబిలిటీ ఒప్పందాలు కుదుర్చుకుంటూ, భారతీయ యువతకు దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ అవకాశాలు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రోజ్‌గార్ మేళా కార్యక్రమం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రారంభమై, ఇప్పుడు ఒక బలమైన వ్యవస్థగా మారిందని ప్రధాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది మంది యువతకు ఉద్యోగాలు లభించాయని తెలిపారు. ప్రభుత్వ శాఖలతో పాటు వివిధ రంగాల్లో నియామకాలను వేగవంతం చేయడంలో రోజ్‌గార్ మేళా కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. యువతకు ఉద్యోగం కేవలం ఉపాధి మాత్రమే కాదని, అది వారి ఆత్మవిశ్వాసాన్ని, దేశంపై నమ్మకాన్ని పెంచే అంశమని మోదీ వ్యాఖ్యానించారు. అందుకే ఉద్యోగాల కల్పనను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుందని చెప్పారు. ప్రభుత్వ నియామకాలతో పాటు, ప్రైవేట్ రంగం, స్టార్టప్‌లు, స్వయం ఉపాధి అవకాశాలను కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. భారత యువత ప్రపంచ స్థాయిలో పోటీ పడగల సామర్థ్యం కలిగి ఉందని ప్రధాని విశ్వాసం వ్యక్తం చేశారు. నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ శిక్షణ, ఆధునిక విద్య ద్వారా యువతను భవిష్యత్తుకు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

# క్రెడిట్ చోరీ అనేవారికి ఏం క్రెడిట్ ఉంది?

(మొదటి పేజీ తరువాయి)

సాధించాం. గత పాలనలో అమరావతిపై మూడు ముక్కలాట ఆడారు. శ్మశానం, ఎడారి అన్నారు. ఇప్పుడూ ప్రెస్ మీట్లు దపెట్టి క్రెడిట్ చోరీ చేశామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. క్రెడిట్ చోరీ అనేవారికి ఏం క్రెడిట్ ఉందని మాట్లాడుతున్నారు? రాజధానిపైనా విషం చిమ్ముతున్నారు. నాపై నమ్మకంతో 29 వేల మంది రైతులు 33 వేలు ఎకరాల భూమి రాజధాని కోసం ఇచ్చారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతి ఆగదు. ఆనాడు సైబరాబాద్ నగరాన్ని నిర్మించాను. నేడు అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశం ప్రజలు ఇచ్చారు. ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతిని తయారుచేస్తాం. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పేదల సేవలో, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం 2, అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాం. 18 నెలల్లో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. దేశంలో 25 శాతం పెట్టుబడులు మన రాష్ట్రానికే రావడం ఎన్డీఏ ప్రభుత్వ సమర్థత పాలనకు నిదర్శనం“ అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలకు భూమి అంటే సెంటిమెంట్ అని, అలాంటి భూమికి గత ప్రభుత్వంలో భద్రత లేకుండా చేశారని ముఖ్యమంత్రి ఆరోపించారు. “ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అనే దుర్మార్గపు చట్టంతో, 22ఏ అక్రమాలతో ప్రజల జీవితాలతో వికృత క్రీడ ఆడారు. సర్వే రాళ్లు, పాస్ పుస్తకాలపై ఫొటోలు వేసుకోవడం కోసం రూ. 700 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు“ అని ఆయన గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల భూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టిందని తెలిపారు. “మేం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. ప్రజల ఆస్తులకు పూర్తి భద్రత కల్పించాం. రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందించి, మీ భూమికి మేం గ్యారెంటీ అని భరోసా ఇచ్చాం“ అని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా సర్వనాశనం చేసి రాయలసీమను రాళ్ల సీమగా మార్చారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాకే రాష్ట్రంలో తిరిగి అభివృద్ధి, సంక్షేమ పాలన మొదలైందని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ఆయన వివరించారు.



# టీ-హబ్ స్టార్టప్‌లకే పరిమితం

ఇతర ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయడం టీ-హబ్ లక్ష్యాలకు విరుద్ధమని స్పష్టం చేశారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను ఖాళీ చేయాల్సిన అవసరం ఉంటే, అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని ఆదేశించారు. స్టార్టప్‌ల కోసం ప్రత్యేకంగా నిర్మించి రూపొందించిన టీ-హబ్‌ను సాధారణ పరిపాలనా కార్యాలయాలుగా మార్చే ఆలోచనలను పూర్తిగా విరమించుకోవాలని అధికారులకు సూచించారు. టీ-హబ్‌ను ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్ క్యాటలిస్ట్‌గా మాత్రమే కొనసాగించాలని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. దేశీయంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ హైదరాబాద్‌ను స్టార్టప్ హబ్‌గా నిలబెట్టడంలో టీ-హబ్ కీలక పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, యువ ఛారీములు హైదరాబాద్ వైపు ఆకర్షితులవడానికి టీ-హబ్ ప్రధాన కారణమని అన్నారు.దస్టార్టప్‌లకు అవసరమైన మౌలిక సదుపాయాలు, మార్గదర్శకత్వం, పెట్టుబడి అవకాశాలు ఒకే చోట లభించేలా టీ-హబ్‌ను అభివృద్ధి చేశామని వివరించారు. ఈ వేదికను ఇతర అవసరాల కోసం వినియోగించడం వల్ల స్టార్టప్ రంగానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం



తీసుకున్న విధాన నిర్ణయాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని, ఎలాంటి గందరగోళానికి తావు ఇవ్వకుండా స్పష్టతతో వ్యవహరించాలని సూచించారు. యువత, పరిశ్రమలు, ఆవిష్కరణలను ప్రోత్సహించే దిశగానే ప్రభుత్వ విధానాలు కొనసాగుతాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. టీ-హబ్ విషయంలో ఎలాంటిశీా ఉండదని, ఇది పూర్తిగా స్టార్టప్‌ల కోసమేనని తేల్చిచెప్పారు. ఈ ఆదేశాలతో టీ-హబ్ భవిష్యత్‌పై నెలకొన్న అనుమానాలకు స్పష్టత వచ్చిందని, స్టార్టప్ వర్గాలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలుస్తోంది.

## మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధం

తెలంగాణలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల నిర్వహణను మరింత క్రమబద్ధంగా, సమర్థవంతంగా నడిపించేందుకు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా ఇన్‌ఛార్జ్‌లు (సమన్వయకర్తలు)ను నియమించింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికారికంగా జాబితాను విడుదల చేశారు. ఈ నిర్ణయం పార్టీ ఎన్నికల వ్యూహంలో ఒక కీలక మైలురాయిగా రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌కు ఒక సీనియర్ నాయకుడిని ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తూ బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి పోలింగ్, ఫలితాల వరకు మొత్తం వ్యవహారాన్ని పర్యవేక్షించే బాధ్యత ఈ ఇన్‌ఛార్జ్‌లదేనని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక నాయకత్వానికి, పార్టీ కేడర్‌కు వీరు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని, క్షేత్రస్థాయిలో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.

ఇన్‌ఛార్జ్‌ల ప్రధాన బాధ్యత పార్టీ శ్రేణులను సమన్వయం చేయడమేనని కేటీఆర్ తెలిపారు. స్థానిక పరిస్థితులు, రాజకీయ వాతావరణం, ప్రజాభిప్రాయాన్ని బట్టి ఎన్నికల వ్యూహాలను రూపొందించడం వీరి కీలక పాత్రగా పేర్కొన్నారు. వార్డు స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ బలాబలాలను అంచనా వేసి, బలహీనతలను సరిదిద్దే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విధానం ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ పట్టు మరింత బలపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## అమరావతిలో జ్యోతిరావు పూలే స్మృతి వనం

**ఏప్రిల్ 11న సీఎం శంకుస్థాపన: మంత్రి సవిత**

గొల్లపూడి:అమరావతిలో మహాత్మా జ్యోతిరావు పూలే స్మృతి వనం నిర్మించనున్నట్టు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. పలు బీసీ సంఘాల నేతలతో గొల్లపూడి బీసీ భవన్‌లో శనివారం మంత్రి సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 11న జ్యోతిరావు పూలే 200 జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పూలే స్మృతి వనం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అమరావతిలో అయిదెకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. దీనికి మహాత్మా జ్యోతిరావు పూలే పేరు పెట్టనున్నామని మంత్రి ప్రకటించారు.



# సింగరేణి ATMలా మారిందా?

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలంగాణ రాజకీయాల్లో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లో జరిగిన చిట్‌చాట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి కొలరీస్ సంస్థను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం “ఏటీఎం”లా మార్చేశాయని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రానికి కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థను దోచుకున్న కారణంగానే నేడు సింగరేణి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం సుమారు రూ.42 వేల కోట్ల అప్పుల్లో మునిగిపోయిందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఇది ఒక్కరోజులో, ఒక్క ఏడాదిలో వచ్చిన పరిస్థితి కాదని, దశాబ్దకాలంగా కొనసాగుతున్న అవకతవకలు, అక్రమాలు, రాజకీయ జోక్యాల ఫలితమేనని ఆయన అన్నారు. 2014 నుంచి సింగరేణిలో భారీ స్థాయిలో దోపిడీ జరిగిందని, అప్పటి నుంచి సంస్థను వ్యవస్థబద్ధంగా ఖాళీ చేశారని ఆరోపించారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబమే ఈ దోపిడీకి కేంద్రబిందువుగా ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబం సింగరేణిని వ్యక్తిగత ఆస్తిలా భావించి వ్యవహరించిందని బండి సంజయ్ విమర్శించారు. కాంట్రాక్టులు, నియామకాలు, కొనుగోళ్లు అన్నింటిలోనూ అవినీతి రాజ్యమేలిందని, ప్రజాధనం లూటీ అయిందని ఆరోపించారు. సింగరేణిలో జరిగిన అవకతవకలకు సంబంధించిన కీలక రికార్డులు వెంటనే సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విచారణలో ఆలస్యం జరిగితే సాక్ష్యాలు తారుమారయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సింగరేణిపై సమగ్ర విచారణ జరపాల్సిన పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే ఉందని బండి సంజయ్ తేల్చిచెప్పారు. కేంద్రం తరఫున అవసరమైన సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, కానీ మొదటి అడుగు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం వేయాలని సూచించారు. విచారణను రాజకీయ రంగు పులుమకుండా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. తప్పు చేసిన వారు ఎంత పెద్ద నాయకులైనా సరే శిక్ష తప్పదన్న సంకేతాన్ని ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై కూడా బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు ప్రస్తుతం విచారణలా కాకుండా టీవీ సీరియల్‌లా మారిందని ఎద్దేవా చేశారు. నిజంగా ఫోన్ ట్యాపింగ్ జరగలేదని కేసీఆర్ కుటుంబం దైవసాక్షిగా ప్రమాణం చేయడానికి సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. ఈ వ్యవహారం అంతా కేటీఆర్ నియోజకవర్గమైన సిరిసిల్ల కేంద్రంగానే నడిచిందని, అక్కడ నుంచే అక్రమ నిఘా వ్యవస్థ పని చేసిందని ఆరోపించారు. తన ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని బండి సంజయ్ ఆరోపిస్తూ, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, సామాన్యుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేసి భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై దాడేనని, వ్యక్తిగత స్వేచ్ఛల్ని కాలరాస్తున్న చర్యలని ఆయన విమర్శించారు. ఈ



అంశంపై సమగ్ర దర్యాప్తు జరగాలని, నిజాలు బయటకు రావాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఆస్తులపై వాలుతున్న “రాబందుల” నుంచి సంస్థను కాపాడతామని బండి సంజయ్ స్పష్టం చేశారు. సింగరేణి తెలంగాణ ప్రజల సొత్తు అని, దాన్ని కొందరు రాజకీయ నాయకులు, మధ్యవర్తులు దోచుకునే హక్కు లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే సింగరేణికి పూర్వ వైభవం తీసుకొస్తామని, సంస్థను లాభాల బాటలో నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. దోపిడీకి పాల్పడ్డ వారిని ఎవరినీ వదలబోమని, అవసరమైతే ప్రత్యేక విచారణ కమిషన్ ఏర్పాటు చేసి అవినీతి మూలాలు పెకలిస్తామని ఆయన అన్నారు. కార్మికుల హక్కులను కాపాడుతూ, సింగరేణిని ఆధునికీకరణ దిశగా తీసుకెళ్లడం తమ లక్ష్యమని చెప్పారు.

# నైపుణ్యాభివృద్ధే భవితకు భరోసా

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన సీనియర్ డేటా సైంటిస్ట్ ప్రవీణ్ కుమార్





**పటాన్చెరు జనవరి 24 ప్రభాత సూర్య:** మండలం లోని పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కృత్రిమ మేథస్సు, డేటా సైన్సులో నైపుణ్యాభివృద్ధి సాధించాలని, అప్పుడు ఉద్యోగాలే మనను వెతుక్కుంటూ వస్తాయని ఆమ్జెన్ ఇండియా సీనియర్ డేటా సైంటిస్ట్, ఏఐ లీడ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణితం, గణాంకాల విభాగం ఆధ్వర్యంలో 'నేర్చుకోవడానికి, నిర్మించడానికి, వినియోగించడానికి అవసరమైన కృత్రిమ మేధస్సు ప్రాథమికాంశాలు' అనే అంశంపై శనివారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. డేటా సైన్స్, అనలిటిక్స్, కృత్రిమ మేధస్సులో దాదాపు 14 ఏళ్లకు పైగా ఆయనకున్న పరిశ్రమ అనుభవాన్ని ఉపయోగించి, ప్రవీణ్ కుమార్ వాస్తవ ప్రపంచంలో కృత్రిమ మేధస్సు



పరిష్కారాలను నేర్చుకోవడం, నిర్మించడం, వినియోగించుకోవడంపై ఆచరణాత్మక విధానాలతో కూడిన విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. పరిశ్రమ అంచనాలు, ఆరోగ్య సంరక్షణ, కేంద్రీకృత కృత్రిమ మేధస్సు వినియోగం, జనరేటివ్ ఏఐలో ఉద్భవిస్తున్న ధోరణులను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఇది విద్యార్థులకు ఆ రంగంలో ప్రస్తుత, భవిష్యత్తు అవకాశాలపై స్పష్టమైన దృక్పథాన్ని ఏర్పరచింది. ఈ కార్యక్రమంలో గీతం, ఇతర కళాశాలల ఎమ్మెస్సీ డేటా సైన్స్ విద్యార్థులు, పలువురు అధ్యాపకులు దాదాపు 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ బీ.ఎం.నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా హాజరయ్యారు. పరిశ్రమ-విద్యా సహకారాన్ని బలోపేతం చేయడంలో గీతం నిబద్ధతను వారు ప్రోత్సహించారు. ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని గణిత, గణాంక విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి సమన్వయం చేశారు.





# సరస్వతి పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు జనవరి 24 ప్రభాత సూర్య:** మండలంలో వసంత పంచమి పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ భవన్ లో బెంగాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సరస్వతి దేవి పూజ కార్యక్రమంలో పటాన్చెరువు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకర్షించాయి. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు షకీల్, రామ్మోహన్, ఉత్సవ కమిటీ సభ్యులు రవి, చటర్జీ, మండల్, తదితరులు పాల్గొన్నారు.

# వసంతపంచమి పేరుతో ముందస్తు అడ్మిషన్లు సరి కాదు...

## ప్రైవేట్ స్కూల్స్ పై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్ డిమాండ్.....





**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** రంగారెడ్డి జిల్లా వివిధ మండలాలో వసంత పంచమి పేరుతో కార్పొరేట్, ప్రవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆఫర్లతో అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలల చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఆడిషనల్ డీఈఓ పూర్ణచందర్ రావు కి ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్య వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వివిధ మండలాలలో ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలో విద్యా వ్యాపారం దిశగా 2025-26 విద్యాసంవత్సరం గడవకముందుకే, వసంత పంచమి పేరుతో 2026-2027 విద్యా సంవత్సరంకి గాను నోఅడ్మిషన్ ఫీ, డిస్కౌంట్ల పేరుతో ముందస్తు అడ్మిషన్లు బహిరంగంగా ఇస్తాను రాజ్యాంగ చేపడుతున్నారు. అడ్మిషన్లు ఫీ, బుక్స్, డ్రెస్, టై, బెల్ట్ పేర్లతో లక్షలకు లక్షలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి విద్య పేరుతో వ్యాపారం చేస్తు ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమలో ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్య రంగారెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్ జిల్లా సహా కార్యదర్శి కె.శివ,జే. ధర్మ తేజ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పి.వినోద్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ టీ. నితీష్ పాల్గొన్నారు.

# గంజాయి ముఠా దాడి: కారుతో కానిస్టేబుల్‌ను ఢీకొట్టి పరార్‌కు యత్నం!

**నిజామాబాద్:** జిల్లాలో గంజాయి తరలిస్తున్న ముఠా పోలీసులపై దాడికి పాల్పడింది. కారులో గంజాయి అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారం మేరకు విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ సౌమ్య వాహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. క్రమంలో గంజాయి ముఠా సభ్యులు ఆగకుండా కానిస్టేబుల్ సౌమ్యాను కారుతో ఢీకొట్టి అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో సౌమ్యకు తీవ్ర గాయాలు కావడంతో సహచర పోలీసులు వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు చికిత్స కొనసాగుతోంది.ఘటనపై అప్రమత్తమైన పోలీసులు గంజాయి ముఠాను వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి గంజాయి, వాహనం స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై హత్యాయత్నం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసులపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.



# కాంట్రాక్ట్ కార్మికుల 5నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్

**తుర్కయంజాల్,జనవరి 24, ప్రభాత సూర్య:** జిహెచ్ఎంసీ శంషాబాద్ జోన్ పరిధిలోని రాగన్నగూడలో ఆదిభట్ల సర్కిల్ కార్యాలయం ముందు తమకు రావాల్సిన 5నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్, హరితహారంలో పనిచేస్తున్న సుమారు 70 మంది కార్మికులు ధర్నా నిర్వహించి జోనల్ కమిషనర్ చంద్రకళ, ఆదిభట్ల డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి గార్లతో సమస్యలను వివరించారు. విషయంపై స్పందించిన జోనల్ కమిషనర్ చంద్రకళ ఈ నెలాఖరు నాటికి వేతనాలు ఇచ్చేవిధంగా అలాగే ఉద్యోగ భద్రత అంశంపై క్లారిటీ ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.కిషన్ మాట్లాడుతూ తుర్కయంజాల్, తొర్రూరు డివిజన్లలో పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న కాలనీలలో పారిశుద్ధ్య పనులు మరియు ఇతర పనులను నిర్వహించడానికి నాలుగు సంవత్సరాల క్రితం నుండి హరితహారం పేరుతో అలాగే రెండు మూడు సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ పేరుతో సారీ 71మంది కార్మికులను నియమించడం జరిగిందనీ మూడు, నాలుగు నెలలకోసారీ వేతనాలు ఇస్తూ పని చేయించారని అన్నారు.ఇప్పుడు మీ కాంట్రాక్ట్ ముగిసిందని మీరు విధుల్లో రాకూడదని ఈ రోజు నుంచి కార్మికులను విధుల నుంచి తొలగించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సుమారు నాలుగు సంవత్సరాల పైబడి పనిచేస్తున్న ఈ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనియెడల నష్టపోయిన కార్మికులకు మద్దతుగా ఇతర ప్రజా సంఘాలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణ,నాయకులు సీహెచ్ జ్యోతిబస్,కార్మికులు నార్ల కంటి సాలయ్య, గోపాల్, ప్రవీణ్, అంజి, వెంకట్ రెడ్డి, వెంకటయ్య, చెక్క ప్రదీప్, స్వప్న, మల్లెల జయ, యశోద, వినోద, మంజుల, విష్ణు, రాధిక, లలిత, యాదమ్మ, యశోద,జ్యోతి సంజయ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ కలిసిన కాంట్రాక్టర్లు



**తుర్కయంజాల్,జనవరి 23, ప్రభాత సూర్య:** ఆదిభట్ల జిహెచ్ఎంసి సర్కిల్ -15 కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం రాగన్నగూడ సర్కిల్ కార్యాలయంలో శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళను,ఎస్ఈ కిష్టప్ప,డిసీ సత్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సన్మానించారు.అనంతరం కాంట్రాక్టర్లు మున్సిపాలిటీలో పెండింగ్ లో ఉన్న బిల్లును ఇప్పించాలని కమీషనర్ కు విన్నపించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సుంకరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి ఓంకార స్వామి, ట్రెజరర్ వి శ్రీనివాస్, ఉపాధక్షులు ఎం చంద్రారెడ్డి, ా. గణేష్,కాంట్రాక్టర్స్ ,విష్ణువర్ధన్ రెడ్డి, వేముల వెంకటయ్య, వేముల శీను, సిహెచ్ లింగారెడ్డి, జితేందర్ రెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, అభిలాష్, +. యాదగిరి, రఘువర్ధన్ రెడ్డి, , జ. సాయిబాబా,ా. బాలీశ్వర్ తదితరులు.

# ఘనంగా 168 వ వారం అన్నప్రసాద కార్యక్రమం.....

**చందానగర్ ప్రభాత సూర్య :** హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన ( భోజన) కార్యక్రమం ఏంతో అధ్భుతమైన కార్యక్రమం అని భారతీయ స్టేట్ భ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పల్లం రాజు తెలిపారు . హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అన్న ప్రసాద భోజన కార్యక్రమంలో పాల్గొన్న అధికారి కుటుంబ సభ్యులు వేలాది మందికి భోజనాలను వడ్డించడం జరిగింది. నిర్వహించిన భోజన కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఏలాంటి ఇబ్బందులు లేకుండా హోప్ ఫౌండేషన్ సభ్యులు తగిన చర్యలు తీసుకున్నారు . ఈ కార్యక్రమంలో ఘాలి కృష్ణ, ఆపర్ణ, మధుసూధన్ రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ యాంత్రీకరణతో అధిక ఉత్పత్తులు





పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## 64 మందు రైతులకు 20 లక్షల రూపాయల సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ

**పటాన్చెరు జనవరి 24 ప్రభాత సూర్య:** మండలంలోని ఆధునిక వ్యవసాయంలో వ్యవసాయ యాంత్రీకరణ కీలకపాత్ర పోషిస్తుందని.. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు అందిస్తుందని.. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని రైతులకు సబ్సిడీ పైన మంజూరైన వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను శనివారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సాంప్రదాయ పద్ధతులతో వ్యవసాయం చేయడం మూలంగా తక్కువ దిగుబడితోపాటు అధిక ఖర్చు మూలంగా రైతు నష్టపోతున్నారని తెలిపారు. కృత్రిమ మేదస్సు ద్వారా తయారైన యంత్రాలు వాడకం ద్వారా సాగు వ్యయం తగ్గడంతో పాటు ఉత్పత్తుల పెరుగుతున్నాయని తెలిపారు. ప్రతి యంత్ర పరికరం పై ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా 64 మంది రైతులకు 20 లక్షల రూపాయల సబ్సిడీతో 27 లక్షల రూపాయల విలువైన వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలిమల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి, వ్యవసాయ శాఖ ఏడి మనోహర, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.





# క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు జనవరి 24 ప్రభాత సూర్య:** మండలం లోని క్రిస్టియన్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని చర్చిల కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 10 లక్షల 80 వేల రూపాయల విలువైన చెక్కులను శనివారం సాయంత్రం ఆయా చర్చిల పాస్టర్లకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనివార్య కారణాల మూలంగా చెక్కుల పంపిణీ ఆలస్యం జరిగిందని తెలిపారు. రెండు విడతలలో మొత్తం 70 చర్చిలకు 21 లక్షల రూపాయలను అందచేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నుండి మంజూరైన ప్రతి పైసాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, మెప్మ డిపిఒ స్వాతి, సిఓలు రేఖా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకుందాం:సీఐ జీ.మన్మథ కుమార్

## ట్రినిటీ పాఠశాల ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన...






**చౌటుప్పల్.జనవరి 24. ప్రభాత సూర్య:** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చౌటుప్పల్ సీఐ జీ.మన్మథ కుమార్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అరైవ్.. అలైవ్ - 2026 కార్యక్రమంలో భాగంగా శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు భద్రత,హెల్మెట్, డ్రంక్ అండ్ డ్రైవ్ లపై సీఐ జి.మన్మథ కుమార్ వాహనదారులకు పోలీస్ సిబ్బందితో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు.రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల వాహనదారులు తమ అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్న దృష్ట్యా ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలని వారికి సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు తప్పక సీటు బెల్టు ధరించాలన్నారు. అతివేగంగా,మద్యం సేవించి,వాహనం నడిపేటప్పుడు మొబైల్ లో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని వాహనదారులకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం, అతివేగం,అజాగ్రత్త, వాహన నిర్వహణ లోపం కారణంగానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**ట్రినిటీ ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన...**

అంతర్జాతీయ విద్యా దినోత్సవం, రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో తంగడపల్లి చౌరస్తా, వలిగొండ చౌరస్తా, గాంధీ పార్క్, బస్టాండ్ జాతీయ రహదారి ల వద్ద వాహనదారులకు సీఐ జి మన్మథ కుమార్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రణీత రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఎస్ఐ యాదగిరి, ఎస్సై ఉపేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ లతో కలిసి విద్యార్థులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని వాహనదారులకు చాక్లెట్లు, పుష్పాలు అందజేసి అవగాహనను కల్పించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని వాహనదారులను విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యాదగిరి,ఎస్ఐ ఉపేందర్ రెడ్డి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ట్రినిటీ పాఠశాల చైర్మన్ కె వి బి కృష్ణరావు, పాఠశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# యువత మేల్కోవాలి

## మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి బాటలో నడవాలి

### కాంగ్రెస్ పార్టీ మండల మీడియా కన్వీనర్ శ్రీరాముల రవి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 24( ప్రభాత సూర్య ):** మద్యపానం కారణంగా సమాజంలో అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని మండల మీడియా కన్వీనర్ శ్రీరాముల రవి తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం మా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మద్యపాన నిషేధం కోసం తీసుకున్న నిర్ణయం గొప్పదని ఆయన అన్నారు.మద్యానికి బానిసై కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని, యువత దారి తప్పకుండా ఉండాలంటే మద్యరహిత సమాజం అవసరమని పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ నిర్ణయం కాకుండా, ప్రజల ఆరోగ్యం, కుటుంబాల భవిష్యత్తును కాపాడే ఉద్యమమని అన్నారు.యువత మెల్కొని మద్యానికి నో చెప్పాలని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మద్యపాన నిషేధ ఉద్యమానికి ప్రజలంతా, పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.



# శిల్పారామం లో చత్తీస్గర్ద్ గాంధీ శిల్ప బజార్ హ్యాండీక్రాఫ్ట్స్ మేళా....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో చత్తీస్గర్ద్ గాంధీ శిల్ప బజార్ హ్యాండీక్రాఫ్ట్స్ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీమతి ప్రియాంక మరియు శ్రీమతి వేముల రాధికా శిష్య బృందం కూచిపూడి నృత్య అలరించింది. శ్రీమతి ప్రియాంక శిష్య బృందం పుష్పాంజలి, శ్రీ గణపతిని, మూషిక, దేవి నీయతున్నాయి, రామ కోదండ రామ , గంధము పూయరుగా, తులసీదళములతో రామచంద్రయ్య అంశాలను సింధు, శాన్వి, సాక్షి, శ్రీజ, అమేయ,మీను అనన్య మొదలైన వారు ప్రదర్శించారు. శ్రీమతి వేముల రాధికా శిష్య బృందం విగ్నేశ్వర కీర్తన.భామాకలాపం, శరణు సిద్ధి, దశావతర తరంగం, మామవతు శ్రీ సరస్వతి, శివ పంచాక్షరీ, శివ తరంగం, రామాయణ శబ్దం కృతిక, అనైనా, సాన్విక,కాత్యాయని, సహస్ర, అద్వికా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ప్రజలే నా ఆయుధం ప్రజలే నా బలం...


**ప్రభాత సూర్య చండూర్.:** గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ నేను ఉన్నంతవరకు ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని అదేవిధంగా నా కుటుంబ సభ్యులు కూడా అందుబాటులో ఉంటారని ప్రజలకు ఏది అయినా కూడా మేము అందుబాటులో ఉంటామని ఇప్పటివరకు కూడా గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు నిత్యవసర వస్తువులు ఇచ్చుకుంటూ వస్తున్నామని ఇంకా కూడా ప్రజలకి ఏమైనా ఇబ్బంది ఉంటే చూసుకోవడానికి నేను సిద్ధంగా ఉన్నానని వారి పేర్కొన్నారు

# వసంత పంచమి శుభ సందర్భంగా ఘనంగా సరస్వతి మాత పూజలు

**పటాన్చెరు జనవరి 24 ప్రభాత సూర్య:** మండలం లోని ఆల్విన్ కాలనీలోని కళింగ అసోసియేషన్ శ్రీ రామ్ నగర్ కాలనీలోని జయ దుర్గ యూత్ అసోసియేషన్ అంబేద్కర్ కాలనీ అంబేద్కర్ భవన్ ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ్రాచీ= టౌన్షిప్ లో ఏర్పాటు చేసిన సరస్వతి మాత పూజా కార్యక్రమాలలో పాల్గొని, భక్తిపూర్వకంగా దర్శనం చేసుకున్న మాద్రి పృథ్వీరాజ్ .ఈ సందర్భంగా ప్రతి విద్యార్థి, యువతీ యువకులకు సరస్వతి మాత కృపతో జ్ఞానం, విజ్ఞానం, విజయం సిద్ధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో స్థానికులు బి. ఆర్. ఎస్. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వసంతపంచమి పేరుతో ముందస్తు అడ్మిషన్లు సరి కాదు...

## ప్రైవేట్ స్కూల్స్ పై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్ డిమాండ్.....



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : రంగారెడ్డి జిల్లా వివిధ మండలాలో వసంత పంచమి పేరుతో కార్పొరేట్, ప్రవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆఫర్లతో అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలల చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఆడిషనల్ డీఈఓ పూర్ణచందర్ రావు కి ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్య వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వివిధ మండలాలలో ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలో విద్యా వ్యాపారం దిశగా 2025-26 విద్యాసంవత్సరం గడవకముందుకే, వసంత పంచమి పేరుతో 2026-2027 విద్యా సంవత్సరంకి గాను నోఅడ్మిషన్ ఫీ, డిస్కౌంట్ల పేరుతో ముందస్తు అడ్మిషన్లు బహిరంగంగా ఇష్టాను రాజ్యాంగ చేపడుతున్నారు. అడ్మిషన్లు ఫీ, బుక్స్, డ్రెస్, టై, బెల్ట్ పేర్లతో లక్షలకు లక్షలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి విద్య పేరుతో వ్యాపారం చేస్తు ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమలో ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్య రంగారెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్ జిల్లా సహా కార్యదర్శి కె.శివ,జే. ధర్మ తేజ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పి.వినోద్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ టీ. నితీష్ తదితరులు పాల్గొన్నారు.



# బోర్పట్ల లోని అక్రమ కళ్ళు దుకాణాన్ని బందు చెపయ్యాలని సొసైటీ సభ్యుల మోర

**సొసైటీ దుకాణంపై 14 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని వారి ఆవేదన**

**అంజా గౌడ్ అక్రమ ధనార్జన కోసమే అక్రమ కళ్ళు దుకాణాన్ని నడిపిస్తున్నారని ఆరోపణ**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి24:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లోని బోర్పట్ల గ్రామంలో అక్రమంగా ఏర్పాటు చేసిన కళ్ళు దుకాణాన్ని బందు చేయించి గౌడ సొసైటీ సభ్యులకు న్యాయం చేయాలని గౌడ సంఘం సభ్యులు ఎక్సైజ్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా శనివారం సొసైటీ సభ్యులు విలేకరులతో మాట్లాడుతూ వారి ఆవేదన వ్యక్తం చేశారు. గత ఇరవై సంవత్సరాలుగా గ్రామంలో సొసైటీ సభ్యులందరం కలిసి కళ్ళుదుకానాన్ని నడుపుతున్నాం అన్నారు. ఈ సంవత్సరం సొసైటీ సభ్యులందరం కలిసి కల్లు దుకాణం నడుపుతున్నప్పటికీ మా సొసైటీలో ఒకరైన అంజగౌడ్ ఆయన కుమారులు అక్రమంగా నూతన కళ్ళు దుకాణాన్ని ఏర్పాటు చేసి సొసైటీ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సొసైటీలో ఉన్న 14 కుటుంబాలు సొసైటీకి చెందిన కళ్ళు దుకాణం పైనే ఆధారపడి ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమదుకానం విషయం పై సంబంధిత ఎక్సైజ్ అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు తీవ్ర ఆందోళన చెందారు. కావున ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి అక్రమ కళ్ళు దుకాణాన్ని మూసి వేసే విధంగా చట్టపరంగా అంజా గౌడ్ ఆయన కుమారులపై చర్యలు తీసుకొని బోర్పట్ల సొసైటీ సభ్యులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజుగౌడ్, చెన్నాగౌడ్, ఆంజనేయులు గౌడ్, నరసింహ గౌడ్, ఆశ గౌడ్, మల్లేశం గౌడ్, నరసింహ గౌడ్, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్..





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి24:** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రెడ్డి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన పి ఎచ్ సి లోని రక్త పరీక్షల గది, మందులు పంపిణీ చేసే గది, ఇన్ పేషెంట్స్ వార్డు, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ లను పరిశీలించారు. ప్రతి రోజూ ఆసుపత్రికి ఎంతమంది రోగులు వస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈనెలలో ఎన్ని డెలివరీల లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నారని ,ఇప్పటివరకు ఎన్ని డెలివరీలు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తి గత పరిసరాల పరి శుభ్రతపై తగు జాగ్రత్తలు, సలహాలు ఇవ్వాలన్నారు. వచ్చిపోయే రోగులందరితో మర్యాదపూర్వకంగా ఉండి వైద్యం చేయాలని, అలాగ మందుల ను ఎప్పటికప్పుడు పరిశీలించి కాలం చెల్లిన మందులను వాడకుండా ఎప్పటికప్పుడు కొత్తవి అందుబాటులోకి తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భూనీళా సమేత శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవం

**పాల్గొన్న రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ.**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 24:** అందోల్ పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన భూనీళా సమేత శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సామాన్య భక్తులతో కలిసి కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. అనంతరం శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వాతావరణం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో మార్కెఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, సురేందర్ గౌడ్, ఎస్. కృష్ణారెడ్డి, చిట్టిబాబు, రామకృష్ణ, ప్రవీణ్, మున్నూరు కిషన్, ప్రదీప్ గౌడ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన డాక్టర్ యామిని శ్రుతి

- స్వంత ఖర్చులతో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు
- గ్రామ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు
- సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్



**భువనగిరి, జనవరి24(ప్రభాత సూర్య):** భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలకు అందుబాటులో ఒక ఆరోగ్య కేంద్రం ఉండాలన్న ఆలోచనతో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ జిల్లా వైద్యాధికారులను సంప్రదించి వారి స్వంత ఖర్చులతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరము పేరిట ఒక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి ఆరోగ్య కేంద్రం మన గ్రామపంచాయతి ఆవరణలోని పాత గ్రామ పంచాయతీ భవనం ఖాళీగా నిరూపయోగంగా ఉండడంతో ఆరోగ్య కేంద్రానికి అవసరమయ్యే విధంగా మరమ్మతులు చేయించి ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి ఆరోగ్య కేంద్రాన్ని భువనగిరి మండల వైద్యాధికారిని డాక్టర్ యామిని శ్రుతి చేతుల మీదుగా ప్రారంభించారు . గ్రామ ప్రజల సౌకర్యార్థం బొల్లెపల్లి వైద్య బృందం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని వారి వారి ఆరోగ్య సమస్యల గురించి వైద్య పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులను తీసుకున్నారు. ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ దంపతులను గ్రామ ప్రజలు అభినందించారు . ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ తాజ్ పూర్ గ్రామ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే ఏకైక లక్ష్యంతో ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు . విద్య , వైద్యం ఉచితంగా అందిన రోజే ప్రజలు సంతోషంగా ఉంటారని అన్నారు . గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని ప్రతి రాజకీయాలకు అతీతంగా సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ , గ్రామపంచాయతి పాలకవర్గం, సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, అంగన్వాడీ, ఆశ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 24:** మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం నర్సాపూర్ పట్టణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియ కొరకు ఎంపీడీవో కార్యాలయంలో నర్సాపూర్ ఆర్డీవో, తాహాసిల్దార్ , ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసి అధికారులందరూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ పక్రియ మొదలుకొని ఎన్నికలు పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో మునిపల్ ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ మహిపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, ఏం పి డి ఓ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**గుజ్జ పిఏసిఎస్ ఛైర్మెన్ దోడ యాదిరెడ్డి**



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 24(ప్రభాత సూర్య):** పాఠశాల బాగుంటనే, గ్రామం బాగుంటుందని, గుజ్జ పిఏసిఎస్ చైర్మన్ దోడ యాదిరెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండల గుజ్జ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్, పిఏసిఎస్ చైర్మన్ దోడ యాదిరెడ్డి పదవి వచ్చిన నుండి ప్రతి సంవత్సరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి, ఇవ్వడం జరుగుతుంది. ఈ సంవత్సరం వచ్చిన జీతం మొత్తం, 75 వేల రూపాయలతో స్పోర్ట్స్ యూనిఫార్మ్స్ ఇవ్వడం. జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చాలా చక్కగా చదువుకొని, ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ ఎర్ర కవిత మాట్లాడుతూ, ప్రైవేట్ స్కూల్ వెళుతున్న విద్యార్థులతో మాట్లాడి మన గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హై స్కూల్ కి వచ్చే విధంగా మన పాఠశాలలో ఎక్కువమంది విద్యార్థులు చదివే విధంగా చేర్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పెంటయ్య, నవీన్ కుమార్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రావు, వెంకన్న, మధుసూదన్, శ్రీనయ్య, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ ప్లేట్స్ పంపిణీ చేసిన సర్పంచ్ చిన్నయ్య నాయక్

**ఖమ్మం (సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లా రఘునాథ పాలెం మండలం లోని ఎంపీపీఎస్ కొర్లబోడు తండా పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భూక్యా స్వాతి అధ్యక్షతన విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ తో పాటు తండా గ్రామ పూర్వ విద్యార్థులు మరియు తల్లితండ్రుల ఉపాధ్యాయుల సహకారంతో స్పోర్ట్స్ యూనిఫామ్ మరియు నోట్ బుక్స్ ప్లేట్స్ దాతల సహాయంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ ఉపాధ్యాయులు టిఎస్ ఆర్ మూర్తి గుర్రం కేశవరావు గ్రామ సర్పంచ్ భూక్యా చిన్నయ్య నాయక్ ఉప సర్పంచ్ బిమ్లా నాయక్ ఈర్లపూడి జిల్లా పరిషత్ స్కూల్ హెడ్మాస్టర్ భూక్యా పుల్ చంద్ గ్రామ కార్యదర్శి రూప దేవి అంగన్వాడి టీచర్ రమా దాతలు భూక్యా కృష్ణ భూక్యా శంకర్ పాల్గొన్నారు.





# నల్గొండ ఆరోరా లా కళాశాలలో ప్రెషర్స్ డే

**నల్గొండ ప్రభాత సూర్య:** నల్గొండ పట్టణం హైదరాబాద్ రోడ్డు మర్రిగూడ అరోరా లా కళాశాలలో శనివారం ఎల్.ఎల్.బి 3వైడీసీ సెకండియర్ 2024 27వ సంవత్సర విద్యార్థిని, విద్యార్థులు, లా మొదటి సంవత్సర విద్యార్థిని, విద్యార్థులకు ఘనంగా ప్రెషర్స్ డే నిర్వహించడం జరిగింది. మొదటగా సీనియర్ విద్యార్థిని, విద్యార్థులు జూనియర్లను స్వాగతించారు. అనంతరం ప్రిన్సిపాల్ నక్క యాదగిరి, మరియు సీనియర్ విద్యార్థులు మాట్లాడారు యాంటీ ర్యాగింగ్, స్నేహం, ఒకరికొకరు పరిచయాలు ఏర్పడి మంచి వాతావరణం ఉంటుందని తెలిపారు. లాయర్ లేకపోతే న్యాయం లేదని సమాజంలో మంచి ప్రవర్తన, క్రమశిక్షణ కలిగిన వ్యక్తిని తయారు చేయడం లా వ్యవస్థని సమాజంలో అసమానతలను, రాజ్యాంగ స్ఫూర్తితో మంచి పౌరులను తీర్చిదిద్దాలని మనందరి పైన బాధ్యత ఉందని తెలిపారు. జూనియర్లకు ఎలాంటి సలహాలు కావాలన్నా స్నేహపూర్వకంగా అన్నదమ్ముల్లాగా సూచిస్తామని చెప్పారు అదేవిధంగా లా కళాశాల ముఖ్య ఉద్దేశం మహిళలకు వికలాంగులకు, మరియు నిరుపేదలకు లా కళాశాల విద్యార్థులు సలహాలు సూచనలు తెలియజేస్తూ కోర్టులో వాదించడం కూడా జరుగుతుందని మాట్లాడారు . ప్రతి సంవత్సరం ప్రెషర్స్ డే నిర్వహిస్తామని కొనియాడారు సీనియర్లు జూనియర్లతో ఆట,పాటలతో, మిమిక్రీ తో హోరెత్తించి సంతోషపరిచారు, కార్యక్రమంలో సందీప్ రెడ్డి దేవదాస్, శ్రీనివాస్, ధనలక్ష్మి, నాగేందర్, వెంకటేశ్వర్లు, సోనీ, కవిత, విశాల్, రాజ్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి గూడెం గ్రామాభివృద్ధే నా ప్రధాన లక్ష్యం

గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా సర్పంచ్ ఎలికట్టి భరత్

### లక్ష్మీదేవి గూడెం గ్రామపంచాయతీలో తొలి గ్రామ సభ ఘనంగా నిర్వహణ




**వేములపల్లి జనవరి 24 ప్రభాతసూర్య న్యూస్:** వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామపంచాయతీలో శనివారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఎలికట్టి భరత్ అధ్యక్షతన తొలి గ్రామ సభ విజయవంతంగా నిర్వహించారు. ఈ గ్రామ సభకు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి కళ్యాణి గ్రామంలో నెలకొన్న సమస్యలు, పారిశుధ్య లోపాలు, డ్రైనేజీ, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై సమగ్ర నివేదికను గ్రామ సభలో వివరించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు గ్రామ సభకు హాజరై తమ శాఖలకు సంబంధించిన సమస్యలు, పరిష్కార మార్గాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామ సభలో గ్రామస్తులు తమ తమ సమస్యలను ప్రస్తావించగా, వాటన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి దశలవారీగా పరిష్కరిస్తామని సర్పంచ్ ఎలికట్టి భరత్ హామీ ఇచ్చారు. గ్రామ సభను ఉద్దేశించి సర్పంచ్ ఎలికట్టి భరత్ మాట్లాడుతూ, లక్ష్మీదేవి గూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చగా ఉంచేందుకు క్లీన్ అండ్ గ్రీన్ గ్రామం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామంలో అంగన్వాడి కేంద్ర భవనం మంజూరైనదని, అదేవిధంగా మహిళా సంఘ భవనం కూడా ప్రభుత్వం నుంచి మంజూరు కావడం గ్రామాభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని, ప్రతి గ్రామస్తుడు గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ ఎలికట్టి భరత్ కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంటా స్వాతి నరసయ్య , వార్డ్ మెంబర్లు, ఉద్యోగులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# అనర్హులకు ఐఏఎస్ హోదా ?

పనిచేసిన సామాజిక ఫార్ములా

హైదరాబాద్, జనవరి 24, : తాజాగా 16 మంది రెవెన్యూ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే ఇలా ఐఏఎస్ కన్ఫర్మ్ అయి న వారిలో చాలా మంది అనర్హులు ఉన్నారని, అయినా.. ఇటు రాష్ట్రస్థాయిలో పెద్దల ఆశీస్సులు అందుకుంటూ.. ఢిల్లీ స్థాయిలో పైరవీలు చేసుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైగా అనర్హులకు ఐఏఎస్ హోదా ఇచ్చారంటూ.. అటు రెవెన్యూ శాఖ అధికారుల్లోనూ తీవ్ర అసంతృప్తి

గతంలో రిటైర్డ్మెంట్ (60 ఏండ్లు)కు 5 ఏండ్ల కన్నా ముందు ఐఏఎస్ కన్ఫర్మ్ చేయరాదనే నిబంధన ఉండేది. తరువాత దానిని మూడేండ్లకు తగ్గించారు. అయితే తాజాగా ఐఏఎస్ కన్ఫర్మ్ చేసిన జాబితాలో ఇద్దరు అధికారుల పుట్టిన సంవత్సరం 1966 జూన్గా ఉంది. అంటే మరో ఆరు నెలల్లోారు రిటైర్డ్ అవుతారు. మరి వారికి ఎలా వచ్చిందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఏసీబీ, విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణలు ఎదుర్కొంటున్న అధికారులకు ఐఏఎస్ కన్ఫర్మ్ చేయకూడదనే నిబంధనలు ఉన్నాయి. అయితే తాజాగా కన్ఫర్మ్ చేసిన జాబితాలో ఒక అధికారి.. గతంలో ఒక మంత్రి వద్ద పనిచేశాడని, ఆయనపై ఈడీ కేసు నమోద య్యి, విచారణ ఎదుర్కొంటున్నారు. మరి ఆయనకు ఎలా ఐఏఎస్ కన్ఫర్మ్ చేశారనేది కేంద్ర డీవోపీటీ అధికారులకే తెలియాలి. ఇందులో 'రెడ్డి'ఫార్ములా ప్రయోగించారని, అందుకే రాష్ట్రం నుంచి ఆయన పేరు ఢిల్లీకి వెళ్లిందని, అక్కడ కూడా మేనేజ్ చేయడంతో కేసుల విషయాలను పట్టించు కోకుండా ఐఏఎస్ కన్ఫర్మ్ అయ్యిందనే ఆరోపణలు బలంగావినపడుతున్నాయి. పైగా తాజాగా వరంగల్ జిల్లాకు చెందిన ఒక అధికారి ఇంటిపై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. వాస్తవానికి ఆ అధికారి పేరు కూడా ఈ జాబితాలో ఉండేందుకు ప్రయత్నించారని.. అయితే ఏబీసీకేసు ఉండటంతో.. ఆయన పేరును పక్కనపెట్టారని చర్చ జరుగుతోంది.

# తాజ్పూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్





**భువనగిరి, జనవరి 24 (ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో తాజ్పూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ 2026 ను గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఇలాంటి క్రీడా టోర్నమెంట్లు నిర్వహించడం ఎంతో అభినందనీయం అని తెలిపారు. ప్రస్తుత యువత మద్యానికి, డ్రగ్స్కు బానిసలు కాకుండా క్రీడల వైపు మొగ్గు చూపితే ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధ్యమవుతుందన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, నైపుణ్యం, ఫిట్నెస్ను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అలాగే ప్రతి సంవత్సరం ఆగస్టు 29వ తేదీని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. హాకీ దిగ్గజం, "విజార్డ్ ఆఫ్ హాకీ"గా పేరుగాంచిన మేజర్ ధ్యాన్చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారని వివరించారు. తాజ్పూర్ ప్రీమియర్ లీగ్లో పాల్గొనే ప్రతి క్రీడాకారుడూ విన్నర్లాంటివారేనని పేర్కొన్న సీఐ చంద్రబాబుడ గెలిచినా, ఓడినా మన గ్రామ యువతే కావడంతో గ్రామ గెలుపే ముఖ్యమన్నారు. క్రికెట్ టీమ్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేద్దాం

### శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి.. శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామిని ఘనంగా స్వాగతం పలికిన డాక్టర్ పులిపాటి ప్రసాద్






**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** కాలుష్య రహిత సమాజం కోసం మనమంతా కృషి చేద్దాం అని శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి అన్నారు. రైతులకు మద్దతుగా నేలకొండపల్లి నుంచి భక్త రామదాసు ధ్యానమందిరం వరకు సుఫల యాత్ర జరింగింది. ఈ సందర్భంగా ఖమ్మం నగరానికి విచ్చేసిన శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామిని ఖమ్మం నగరంలోని డాక్టర్ పులపాటి నగర్ 2 ప్రాంతంలో గల డాక్టర్ పులిపాటి ప్రసాద్ నివాసంలో డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఘనంగా స్వాగతం పలికారు. ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ నివాసంలో స్వామీజీ భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం ఈ కాలుష్య సమాజంలో ప్రతి వ్యక్తి కాలుష్యాన్ని నియంత్రించేందుకు తమ ఆహారపు అలవాట్లు మార్చుకుంటూ ఆధ్యాత్మిక భావాలతో ముందుకు సాగాలని సూచించారు. ధరిత్రిని కాపాడేది సుఫల యాత్ర అని ఈ ధరిత్రి తోనే మన జీవన యానం ముడిపడి ఉందని ఇహ లోకంలో సకల జీవరాసులు ఉన్నాయని వాటిని రక్షించుకుంటూ మన జీవన యానాన్ని వినాశ రహిత సమాజ కోసం ఆహార పదార్థాల నుంచి మొదలుకొని సమ సమాజ స్థాపన నిర్మాణంలో మనమంతా భాగస్వాములం అయినప్పుడే ఈ భూ ప్రపంచాన్ని కాపాడిన వారమవుతామని తద్వారా ఆరోగ్యవంత మైన సమాజాన్ని నిర్మించిన వా అన్నారు. మన తరమే కాకుండా భావితరాలకు కూడా మనము తీసుకునే శ్రేష్టమైన నిర్ణయాలతో మనుగడ సాధించవచ్చని చిన జీయర్ స్వామి అన్నారు. ఈయాంత్రిక యుగంలో ప్రతిదీ కూడా రేడియేషన్ లతో ముడిపడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మనము వినియోగించే సెల్ఫోన్ల వద్ద నుంచి మొదలుకొని విద్యుత్ గృహపకరణ యాంత్రిక పరికరాలు కూడా కొంత ప్రమాదకరంగా మారాయని వాటి వినియోగంలో మనం దూరంగా ఉన్నప్పుడే మనిషి జీవన ప్రమాణం మెరుగవుతుందని స్వామీజీ అన్నారు. ప్రస్తుత సమాజంలో కుట్రపూరిత వినాశకర ఆలోచనలు ఉన్నాయని అవి దరిచేరకుండా ఉండాలంటే కేవలం ఆధ్యాత్మిక చింతనే మార్గమని స్వామీజీ పేర్కొన్నారు. చిన జీయర్ సంస్థల ముఖ్య సలహాదారు ఎర్నేని రామారావు ఖమ్మం జిల్లా వికాస తరంగిని బాద్యులు శ్రీనివాస రావు మహిళా వికాస తరంగిణి బాధ్యులు నోముల ఉషకన్య భోజెడ్ల శాంతశ్రీ ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాజీ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కూరాకుల నాగభూషణం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు ప్రముఖ న్యాయవాదులు నిరంజన్ రెడ్డి కాటంనేని రమేష్ సత్యప్రసాద్ దిలీప్ చౌదరి బాజ్జీ హైమావతి తిరుమలరావు జీవీ మాల్ అధినేత గుర్రం నరసింహారావు దంపతులు వేములపల్లి వెంకన్న గెజిటెడ్ ఆఫీసర్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ కోటి మాధవరావు వెంకటేశ్వర రావు పుల్లారెడ్డి సత్యనారాయణ ప్రభాకర్ రెడ్డి ఖమ్మం పౌర సమితి నాయకులు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు వర్తక సంఘం అధ్యక్షులు పట్టణ ప్రముఖులు సుమారు రెండు వేల మంది హాజరై ఆధ్యాత్మిక చింతనతో ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్నజీయర్ స్వామివారి ప్రవచనాలు విని మంగళాశాసనాలు తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తులు ఆనందభరితులయ్యారు.

# అందోల్ ఇరిగేషన్ అధికారులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

### అందోల్ నియోజకవర్గం లోని రేగోడ్,అల్లాదుర్గ్,టేక్మాల్ చెరువులకు మహర్దశ

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 24:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో అందోల్ నియోజక వర్గంలోని అల్లాదుర్గ్, రెగోడ్, టేక్మాల్ (మెదక్ జిల్లా) మండలాలలో ఉన్న చెరువులు, కుంట కట్టల మరమ్మత్తులు, పీడర్ కెనాల్ పునరుద్దరణ పనులు, పంట కాల్వల నిర్మాణం, పునరుద్దరణ పనుల పై ఇరిగేషన్ అదికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష లో అల్లాదుర్గ్ మండలం లో ఉన్న 132 , టెక్మాల్ మండలం లోని 135 , రేగోడ్ మండలం లోని 91 చెరువులు, కుంటలు, పీడర్ కేనాల్ లు , పంట కాల్వల మరమ్మత్తుల కోసం బడ్జెట్ అంచనాల ప్రతిపాదనలు రూపోందించాలని మంత్రి ఇరిగేషన్ అధికారులను అదేశించారు. అల్లాదుర్గ మండలం లోని చెరువుల, కుంటల క్రింద 5778 ఎకరాలలో సాగు అవుతున్న అయాకట్, టెక్మాల్ మండలంలోని 5802 ఎకరాలలో సాగు అవుతున్న అయాకట్, రేగోడ్ మండలం లోని 4011 ఎకరాలలో సాగు అవుతున్న ఆయాకట్ లకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించటం తో పాటు అదనపు ఆయకట్టు ను పెంచటానికి చెరువుల మరమ్మత్తు పనులు ఈ సీజన్ లో పూర్తి చేసేలా అవసరమైన కార్యాచరణ ను రూపోందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇరిగేషన్ శాఖాధికారులను అదేశించారు.



టేక్మాల్ మండలం లోని చిన్నచెరువు, పెద్ద చెరువు, అల్లాదుర్గ్ లోని పటేల్ చెరువు, అల్లాదుర్గ్ చెరువు, బోల్కం చెరువు , గడ్డి పెద్దాపూర్ చెరువు, అప్పాజి పల్లి గిద్దమ్మ చెరువు, రామ్ పూర్ చెరువు, ముప్పారం చెరువు, నల్లకుంట చెరువుల కట్టల మరమ్మత్తుల తోపాటు ఫీడర్ కెనాల్ , పంట కాల్వల నిర్మాణం, పునరుద్ధరణ పనులపై మంత్రి చర్చించారు. అలాగే, రేగోడ్ మండలం లోని రేగోడ్ పెద్ద చెరువు , గజ్వాడ , కామోల్లి, కోత్వాల్ పల్లి పెద్ద చెరువుల చెర్వు కట్టల మరమ్మత్తు , ఫీడర్ కెనాల్ , పంట కాల్వల పనుల పునరుద్ధరణ పనులపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇరిగేషన్ శాఖ అధికారులు అంచనాల ప్రతిపాదనలను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి ఇరిగేషన్ శాఖాధికారులను అదేశించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ శాఖ ఈ ఈ రవీంద్ర కిషన్, డిప్యూటి ఈ ఈ సుబ్బలక్ష్మీ, ఎ ఈ లు పాల్గోన్నారు.

# గుంతలు తీశారు... పూడ్చడం మరిచారు

## ఆదర్శ పాఠశాలకు వెళ్లే దారిలేక విద్యార్థుల ఇబ్బందులు...

## సర్వీస్ రోడ్డుపైన ఇబ్బంది పడుతున్న వాహనదారులు...





**చౌటుప్పల్.జనవరి 24. ప్రభాత సూర్య.** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో లక్కారం గ్రామంలోకి వెళ్లే సర్వీస్ రోడ్డులో తెలంగాణ ఆదర్శ పాఠశాలను ముందర నుండి సర్వీస్ రోడ్డు మీదుగా నీటి పైపులు వేయడానికి గుంతలను తీశారు. రోజుల తరబడి పూడ్చకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,రైతులు ఆ దారి గుండా వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం రద్దీగా ఈ సర్వీస్ రోడ్డుపైన తిరిగే ప్రజలకు సర్వీస్ రోడ్డుపై తీసిన గుంతలు ప్రాణసకటంగా మారింది. ఈ సర్వీస్ రోడ్డులో అక్కడక్కడ వీధిలైట్లు కూడా లేకపోవడంతో చీకటి పడితే ఈ సర్వీస్ రోడ్డుపైన వాహనాలపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు జంకుతున్నారు. గుంతలు తీసి వెంటనే పైపులు వేసి పూడ్చి వేయాల్సిన సదరు కాంట్రాక్టర్ గుంతలను గాలికి వదిలివేయడంతో ఆ దారిగుండా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు రోజు నరకయాతన అనుభవిస్తున్నారు. నిత్యం ఈ సర్వీస్ రోడ్డుపైన రాకపోకలు సాగిస్తున్న స్థానిక నాయకులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గుంతలను పూడ్చకపోవడంతో ఆ దారి గుండా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ వెంటనే గుంతలను పూడ్చే విధంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను, నాయకులను కోరుతున్నారు.

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

## గులాబీ తీర్థం పుచ్చుకున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళా అధ్యక్షురాలు మంద పద్మావతి


## ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తాం : నల్లమోతు సిద్ధార్థ




**మిర్యాలగూడ/ప్రభాత సూర్య :** మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ మహిళా అధ్యక్షురాలు మంద పద్మావతి తన అనుచరులతో కలిసి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 35వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి దైద సత్యం సమక్షంలో వీరంతా గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ లో చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ తమ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నల్లమోతు సిద్దార్థ మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ లోకి చేరికలు అధికమయ్యాయని అన్నారు. రేవంత్ సర్కార్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి మొదలైందని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు బంపర్ మెజారిటీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత నల్లమోతు భాస్కర్ రావు కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికి దిక్సూచిగా మారాయని అన్నారు. కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పాలనపై విశ్వాసాన్ని కోల్పోయారని ఆరోపించారు. బీఆర్ఎస్ లో చేరిన ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షలు అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిందని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసిందని అన్నారు. కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా గ్రామాల్లో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళతో దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక మారుమూల గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా కేసీఆర్ సర్కార్ అందజేసిందని చెప్పారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యంగులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేసిందని అన్నారు. దశాబ్దాల భూవివాధాలను తెరదించి భూయజమానులకు హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ధరణీ పోర్టల్ ను రూపొందించిందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పించిందని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా నల్లమోతు భాస్కర్ రావు కృషిచేశారని అన్నారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని నల్లమోతు సిద్దార్థ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, మగ్ దూం పాషా, పశ్య శ్రీనివాస్ రెడ్డి, పునాటి లక్ష్మీనారాయణ, షోయబ్, దైద వెంకటేష్, కోలా రామస్వామి, నేరెళ్ళ శివ, పెండెం పద్మావతి, షెహనాజ్ బేగం, కోదాటి రమ, సరస్వతి, జయమ్మ, మొండికత్తి లింగయ్య, సత్యనారాయణ, బాలు నాయక్, శ్రీకాంత్, శంకర్, నరేష్, కిరణ్, వెంకటేష్, రవి కిషోర్, సైదులు, పవన్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఇక ఆక్స్ లే ప్యూరిఫైడ్ వాటర్

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పేరు గాంచిన ఆక్స్ లే ప్యూరిఫైడ్ వాటర్ కంపెనీ ఇప్పుడు ఢిల్లీలో కూడా తన అమ్మ కాలను ప్రారంభించబోతుంది. సుమారు 13 సంవత్సరాలుగా తెలంగాణలోని ప్రముఖ నగరాలు, పట్టణాల్లో "అక్స్ లే" తన అమ్మకాలను చేస్తుంది. ఇక తాజాగా ఢిల్లీలో కూడా ఆక్వా ఫీన్ కంపెనీ ఆధ్వర్యంలో తయారు అయ్యే "అక్స్ లే" వాటర్ బాటిల్స్ ను విక్రయించేందుకు ఢిల్లీకి చెందిన ఫ్యూచర్ ఇండియా బివరేజెస్ కంపెనీతో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ఆక్వా ఫీన్ కంపెనీ ఎం.డి ఎన్.వి.రావు, ఫ్యూచర్ ఇండియా బివరేజెస్ కంపెనీ ఎం.డి మనిదీప్ సింగ్ ల మధ్య మంగళవారం ఢిల్లీలో జరిగింది. దీనితో తెలంగాణలో అత్యంత ప్రాచుర్యం పొందిన సంస్థ అక్స్ లే వాటర్ ఇక నుంచి ఢిల్లీ నగర వీధుల్లో కూడా ప్రజలు అందుబాటులో ఉండనుందని అక్స్ లే కంపెనీ ఎం.డి ఎన్.వి రావు తెలిపారు. తన వ్యాపార విస్తరణలో భాగంగా ఆక్వా ఫీన్ కంపెనీ ఎం.డి ఎన్.వి రావు ఢిల్లీకి వెళ్లి ఈ ఒప్పందాన్ని చేసుకున్నారు.




# ఒక వైపు సొంత జిల్లా.. మరోవైపు పార్లమెంట్ ఇన్‌చార్జ్ బాధ్యతలు

హైదరాబాద్, జనవరి: రానున్న మున్సిపల్, కార్పొరే షన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పనిచేయడమంటే రెండు పడవల్లో కాళ్లు పెట్టి ప్రయాణించడంలా రాష్ట్ర మంత్రులు భావిస్తున్నా రు. మున్సిపోల్స్‌లో భారీసంఖ్యలో మున్సిపల్,కార్పొరేషన్ స్థానాలు కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ సిద్ధం చేసుకుంది. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా కాం గ్రెస్ పార్టీ మంత్రులకు ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగించింది. దీంతో సొంత నియోజకవర్గం,జిల్లాలోని మున్సిపాలిటీలను గెలిపించుకోవడంతో పాటు.. మరోవైపు ఇన్‌చార్జ్‌గా ఉన్న పార్లమెంట్ నియోజక వర్గాల్లో పార్టీ విజ యం కోసం మంత్రులు పనిచేయాల్సి ఉంటుంది. అయితే ఈ ఎన్నికల్లో ఒకవేళ ప్రతికూలఫలితాలే వస్తే, ఆ ప్రభా వం తమపై పడుతుందనే భయం మంత్రులను వెంటాడుతోంది. మం త్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జులు.. పురపోరులో పోటీ చేసే ఆశావహులనుంచి దరఖాస్తులు తీసుకోవాల్సి ఉంటుంది. ఒక్కో వార్డుకు కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీచేసేవారు పదుల సంఖ్యలో ముందుకొ చ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఇలాంటి సమయంలో మిగతావారిని ఒప్పించి.. ప్రజల్లో పట్టున్నవారినే ఎంపిక చేయాలని పార్టీ పెద్దలు చూచించారు. ఈ విషయంలో ఎంత ప్రయత్నించినా, టికెట్ రానివారు రెబల్స్‌గా బరిలో ఉండేందుకు సిద్ధమవుతారు. ఇలాంటి సమయంలో ఇన్‌చార్జ్‌లుగా ఉన్న మంత్రు లు కీలకంగా వ్యవహారించాల్సి ఉంటుంది. ఒకవేళ రెబల్స్ బుజ్జగింపులకు తలొగ్గకుండా బరిలోనే ఉంటే.. పార్టీ అభ్యర్థుల విజయంపైన ప్రభావం కనిపిస్తుంది. అది ప్రతికూలమైతే, ఫలితాల తర్వాత మిగిలేది తలవంపులేనని మంత్రులుభావిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో జరిగిన చిన్న చిన్న పొరపాట్లు.. పురపోరులో జరగకుండా చూ డాల్సి బాధ్యత కూడా మంత్రులపైనే పెట్టా రు. ఇది తమకు ఒక టాస్క్‌గానే ఉంటుందని కొందరు మంత్రులుఅంతర్గతంగా ఆందోళన చెందుతున్నారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఒక్కో డివిజన్‌కు ఒక మంత్రికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. దీనితోపాటు 100 ఓట్లకు ఒక పార్టీ నాయకుడిని నియమించడంవల్లే విజయం సాధ్యమైందనే విషయం వారు గుర్తుచేస్తున్నారు. కానీ, మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నిక ల్లో ఇటు సొంత జిల్లాలు, అటు ఇన్‌చార్జ్‌గా వ్యవహారించనున్న పార్లమెంట్ నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు,కేడర్‌ను సమన్వయం చేయడం, రెండుచోట్లా అభ్యర్థుల విజయం కోసం ప్రచారం చేయడం అంత సులువైన పనేమి కాదనే చర్చ జరుగుతోంది. ఒక్కో పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనిమున్సిపాలిటీలతో పాటు సొంత నియోజకవర్గంలో ప్రచారం చేయడం ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# అసెంబ్లీ పునర్విభజన సాధ్యమేనా

హైదరాబాద్, జనవరి: అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన అంశం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని, మేడ్చల్ మూడు అసెంబ్లీ నియోజకవర్గాలుగావిడిపోతుందని మంత్రి వెంకటరెడ్డి ప్రకటించడంతో జిల్లాలో కొత్త వాటిపై తీవ్ర చర్చ జరుగుతోంది. 2028 వరకు నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందో లేదోనని అనుమానాలు వెలువడుతున్న వేళ మంత్రి వెంకట్‌రెడ్డి దీనిపై క్లారిటీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మేడ్చల్ జిల్లా అలియాబాద్ లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశానికి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వచ్చే ఎన్నికల నాటికి మేడ్చల్ మూడు నియోజకవర్గాలుగా ఏర్పడుతుందని అనడమే గాక, రాష్ట్రంలో 153 అసెంబ్లీ నియోజకవర్గాలలో 125గెలుపొందుతామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. పునర్విభజన జరిగితే 153 కు పెరుగుతాయి. మంత్రికి పక్కా సమాచారం ఉండడం వల్లే క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తోంది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటనతో ఆశావహులు ఉత్సాహపడుతున్నారు. తమకు పోటీ చేసే అవకాశం దక్కుతుందని జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన నాయకులు భావిస్తున్నారు. మేడ్చల్‌నియోజకవర్గంలో సుమారు 7 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. మేడ్చల్ నియోజకవర్గం మూడుగా విడిపోతే తమ నియోజకవర్గంలోనూ మూడు ఏర్పడుతాయని కుతుబు ల్లాపూర్ నాయకులు భావిస్తున్నారు. మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్పల్లి నియోజక వర్గాలలోనూ కొత్తవి ఏర్పడనున్నాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని ప్రకటించగా, మరికొందరు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి మహిళా బిల్లు ఆమోదించిన సందర్భంలో నియోజకవర్గాల పునర్విభజన చేసి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించారు. జనాభా గణన ఉన్నందున 2028 అసెంబ్లీ, 2029 పార్లమెంట్ ఎన్నికలవరకు పునర్విభజన పూర్తి కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. 2001లో చేసిన 84 రాజ్యాంగ సవరణలో 2026 తర్వాత చేపట్టే జనగణన ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరగాలని అందులోపేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం 2014 లోని సెక్షన్ 28 (1) ప్రకారం తెలంగాణలో 153 కు, ఆంధ్రప్రదేశ్లో 225 కు పెంచుకునే వెసులబాటు కల్పించారు. దీని ప్రకారం వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు సీట్లుపెరుగుతాయని భావించారు. సుప్రీంకోర్టులో నియోజకవర్గాల పునర్విభజన విషయమై పిటిషన్ దాఖలు అయింది. జన గణన తర్వాతే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో పునర్విభజన ఉంటుందని కేంద్రం కోర్టుకు తెలిపింది. జనగణన పూర్తయ్యే వరకు నియోజకవర్గాల పునర్విభజన ఉండబోదని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం 2027 జూన్ 4న జనగణనకు షెడ్యూల్ ప్రకటించింది. జనగణనకు చాలా సమయం పడుతుందని 2029 ఎన్నికలవరకు పూర్తి కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. 2029 వరకు జనగణన పూర్తి చేసి పునర్విభజన ప్రక్రియ పూర్తి అవుతుందో, ప్రస్తుత నియోజకవర్గాల ఆధారంగానే ఎన్నికలు జరుగుతాయో వేచి చూడాల్సిందే!

# మహానగర్ విస్తరణకు ఆర్థిక కష్టాలు

హైదరాబాద్, జనవరి: హైదరాబాద్ మహానగర విస్తరణ జలమండలికి కొత్తగా ఆర్థిక కష్టాలు తెచ్చిపెడుతోంది. ఇప్పటికే ప్రతి నెలా రూ.130కోట్ల లోటుతో నడుస్తున్న జలమండలికి కొత్త ప్రాంతాలను తీసుకురావడంతో ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటి వరకు జలమండలి పరిధి అధికారికంగా 1450.2 చదరపు కిలోమీటర్లు. తాజా విస్తరణతో 2,053.2 చదరపు కిలోమీటర్లు కానుంది. విలీనమైన ప్రాంతాల్లో భారీ సంఖ్యలో కొత్త నల్లా కనెక్షన్లు ఇవ్వాల్సిఉంటుంది. సిబ్బందిని అదనంగా నియమించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో జలమండలికి భారీగా నిధులు అవసరం కానున్నాయి. కొత్తగా విలీనమవుతున్న ప్రాంతాల్లో పటిష్టమైన తాగునీరు, మురుగునీటి వ్యవస్థలఏర్పాటుకు ప్రభుత్వమే ప్రత్యేకంగా నిధులు అందించాలిహైదరాబాద్ నగరంలో పెరుగుతున్న మౌలిక సదుపాయాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే హైడ్రాను ఏర్పాటు చేసినట్టు ప్రకటించిన ప్రభుత్వం.

# కేటీఆర్‌ను నేరస్తుడిగా పరిగణించలేదు: మంత్రి జూపల్లి

● ఫోన్ ట్యాపింగ్ దోషులను వదిలే ప్రసక్తే లేదన్న జూపల్లి ● చట్టబద్ధంగానే విచారణ జరుగుతోందని వ్యాఖ్య
● చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి విచారణ చేయడం కొత్తేమీ కాదన్న జూపల్లి



ఫోన్ ట్యాపింగ్ కేసులో దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని రాజకీయ కక్షగా చిత్రీకరించడం పూర్తిగా తప్పని, ఫోన్ ట్యాపింగ్ అనేది అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి జూపల్లి... ఈ కేసులో ప్రజాస్వామ్య పద్ధతిలో, నిష్పక్షపాతంగా దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్?లో పాత్రధారులు ఎవరు? దీని వెనుక సూత్రధారులు ఎవరు? అన్నది ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల పన్నుల డబ్బుతో నడిచే విజిలెన్స్, భద్రతా వ్యవస్థలను దుర్వినియోగం చేయడం దిగజారుడుతనమేనని వ్యాఖ్యానించారు. గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన చర్యలను చూస్తూ ఊరుకోవాలా? దర్యాప్తే చేయకూడదా? అని ఆయన ప్రశ్నించారు. ఈ కేసులో ఎవరినీ లక్ష్యంగా చేసుకుని చర్యలు తీసుకోవడంలేదని, పూర్తిగా చట్టబద్ధంగానే విచారణ సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని అప్పట్లోనే వి.ప్రకాశ్ అనే వ్యక్తి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా తన ఫోన్ ట్యాప్ అయినట్టు గతంలో వెల్లడించిన విషయాన్ని ప్రస్తావించారు. ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి కూడా ఇదే విషయం చెప్పారని అన్నారు. మాజీ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ ఫోన్ కూడా ట్యాపింగ్‌కు గురైందన్న ఆరోపణలు అప్పట్లో వచ్చాయని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్ సహా మరికొందరు కూడా తమ ఫోన్లు ట్యాప్ అయి ఉండొచ్చని అంగీకరించారని జూపల్లి తెలిపారు.కేటీఆర్?కు కేవలం 160 సీఆర్పీసీ కింద మాత్రమే నోటీసులు ఇచ్చారని, ఆయనను నేరస్తుడిగా పరిగణించలేదని మంత్రి స్పష్టం చేశారు. సాక్షిగా సమాచారం కోసం మాత్రమే విచారణకు పిలిచామని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన కోదండరామ్?ను కూడా గతంలో అక్రమంగా అరెస్ట్ చేసిన ఉదంతాన్ని గుర్తు చేస్తూ... చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి విచారణ చేయడం కొత్త విషయం కాదన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావుపై కూడా మంత్రి ప్రశ్నలు సంధించారు. కీలక సమయంలో ఆయన అమెరికాకు ఎందుకు వెళ్లారని నిలదీశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు తిరిగి భారత్?కు వచ్చారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో మార్పులకు అనేక కారణాలున్నాయని, వాటిపై కూడా సమగ్రంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.



## కేసీఆర్ తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారు నాయిని రాజేందర్ రెడ్డి

**కేసీఆర్ అధికారంలోకి రాకముందు, వచ్చాక ఆస్తుల వివరాలు బయట పెట్టాలని డిమాండ్**

**కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని నిలువునా దోచుకుందని విమర్శ**

**జిల్లాలను రద్దు చేస్తామని అబద్ధపు ప్రచారం జరుగుతోందన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర?స్ అధినేత కేసీఆర్ తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ అధికారంలోకి రాకముందు, ఆ తరువాత ఆయన ఆస్తుల వివరాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని నిలువునా దోచుకుందని ఆయన ఆరోపించారు.జిల్లాల రద్దు గురించి ప్రచారం జరుగుతోందని, అయితే ఈ విషయాన్ని ఎవరూ ధృవీకరించలేదని ఆయన తెలిపారు. ప్రజలు తప్పుడు వార్తలను నమ్మి ఆందోళన చెందవద్దని ఆయన సూచించారు. ప్రజలను రెచ్చగొట్టడమే బీఆర?స్ నాయకుల పని అని ఆయన విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా రెండేళ్లలోనే ఎన్నో హామీలను నెరవేర్చామని ఆయన పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, 60 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు భరోసా పథకం, రైతు భరోసా వంటి అనేక హామీలను అమలు చేశామని ఆయన వివరించారు. ప్రభుత్వం ఎంత మంచి పని చేసినా విమర్శించడమే బీఆర?స్ నేతలు పనిగా పెట్టుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఢిల్లీలో కాంగ్రెస్ సమావేశానికి డుమ్మా కొట్టడంపై శశి థరూర్ వివరణ

ఢిల్లీలో జరిగిన కీలక కాంగ్రెస్ సమావేశానికి శశి థరూర్ గైర్హాజరు

పార్టీలో విభేదాలంటూ వచ్చిన ఊహాగానాలకు తెరదించిన థరూర్

సమావేశానికి హాజరు కాలేనని అధిష్టానానికి ముందే సమాచారం ఇచ్చానని వెల్లడి

**కోజికోడ్‌లో సాహిత్య ఉత్సవం కారణంగానే రాలేకపోయానని స్పష్టీకరణ**



పార్టీ అంతర్గత విషయాలను బహిరంగంగా చర్చించనని తేల్చిచెప్పిన థరూర్

కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఢిల్లీలో నిర్వహించిన కీలక సమావేశానికి తాను గైర్హాజరు కావడంపై వస్తున్న ఊహాగానాలకు సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్ తెరదించారు. దీని వెనుక ఎలాంటి రాజకీయ కారణాలు లేవని, సమావేశానికి హాజరు కాలేనని పార్టీ నాయకత్వానికి ముందే సమాచారం ఇచ్చానని ఆయన స్పష్టం చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా శుక్రవారం ఢిల్లీలో కేరళ కాంగ్రెస్ నేతలతో పార్టీ కేంద్ర నాయకత్వం ఒక సమావేశం నిర్వహించింది. ఈ భేటీకి థరూర్ హాజరు కాకపోవడంతో పార్టీలో విభేదాలున్నాయంటూ మరోసారి మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. ఇటీవల కొచ్చిలో రాహుల్ గాంధీ పాల్గొన్న ఒక సమావేశంలో తనకు ఎదురైన అనుభవంతో థరూర్ అసంతృప్తిగా ఉన్నారని, అందుకే ఢిల్లీ సమావేశానికి రాలేదని కథనాలు వెలువడ్డాయి. దానికి తోడు, కేరళలో ప్రధాని మోదీ పర్యటన కూడా ఉండడంతో, కాంగ్రెస్ హై లెవల్ భేటీకి థరూర్ డుమ్మా కొట్టారని వార్తలు వచ్చాయి.ఈ ప్రచారంపై శనివారం కోజికోడ్‌లో మీడియాతో మాట్లాడుతూ థరూర్ స్పందించారు. "నేను చెప్పాలనుకున్నది పార్టీ నాయకత్వానికి చెప్పాను. పార్టీ అంతర్గత విషయాలను బహిరంగంగా చర్చించడం సరికాదు" అని అన్నారు. మీడియాలో వచ్చే వార్తల్లో కొన్ని నిజాలు, కొన్ని అబద్ధాలు ఉండవచ్చుని... దేన్నీ గుడ్డిగా నమ్మవద్దని సూచించారు.ఢిల్లీ సమావేశానికి రాలేకపోవడానికి గల కారణాన్ని వివరిస్తూ, "కోజికోడ్‌లో నా తాజా పుస్తకావిష్కరణ కార్యక్రమం ఉంది. ఈ సాహిత్య ఉత్సవానికి హాజరు కావాల్సి ఉన్నందున ఢిల్లీ రాలేనని ముందే హైకమాండ్ కు తెలియజేశాను. గతంలో రాజకీయ కార్యక్రమాల వల్ల జైపూర్ సాహిత్య ఉత్సవాన్ని వదులుకున్నాను. ఈసారి అలా జరగకూడదనే ఇక్కడికి వచ్చాను" అని థరూర్ వివరించారు. ఈ విషయంపై సీడబ్ల్యూసీ సభ్యుడు రమేశ్ చెన్నితాల కూడా స్పందిస్తూ.. థరూర్ కేవలం రాజకీయ నాయకుడే కాదని, గొప్ప సాహిత్యవేత్త అని, ఈ విషయాన్ని ఆ

## బాలికల విషయంలో ఇప్పటికీ సమాజ దృక్పథంలో మార్పు రావాల్సి ఉంది: కందుల దుర్గేశ్

బాలికల పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్న కందుల దుర్గేశ్

వారు ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా తీర్చిదిద్దాలని వ్యాఖ్య

వారి భద్రత విషయంలో నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని హెచ్చరిక



సమాజంలో బాలికల భద్రత, వారి చదువు, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. బాలికల విషయంలో ఇప్పటికీ సమాజ దృక్పథంలో మార్పు రావాల్సి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. నిడదవోలులోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 'జాతీయ బాలికా దినోత్సవం' కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆడపిల్లలను కేవలం కాపాడుకోవడమే కాదు, వారిని ఉన్నత విద్యావంతులుగా, ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, గురువులు, సమాజం అందరిపైనా ఉందన్నారు.బాలికల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు వంటి వాటికి గురికాకుండా కాపాడటం అత్యంత కీలకమని చెప్పారు. బాలికల హక్కుల పరిరక్షణలో తల్లిదండ్రులు మాత్రమే కాదు... అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు కూడా భాగస్వాములేనని మంత్రి గుర్తు చేశారు. బాలికల భద్రత విషయంలో నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని హెచ్చరించారు.

## జైలు నుంచి విడుదలైన వైసీపీ నేత జోగి రమేశ్

ములకలపల్లి కల్తీ మద్యం కేసులో జోగి బ్రదర్స్ కు బెయిల్ మంజూరు చేసిన కోర్టు

తమపై అక్రమ కేసులు బనాయించి రాజకీయంగా వేధించడమే లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్న జోగి రమేశ్

సీబీఐ విచారణ జరిపించాలని కోరుతూ ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించినట్లు వెల్లడి



నకిలీ మద్యం కేసులో గత కొంతకాలంగా అండర్ ట్రయల్ ఖైదీలుగా జైలులో ఉన్న మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత జోగి రమేశ్, ఆయన సోదరుడు రాము విడుదలయ్యారు. ములకలచెరువు కల్తీ మద్యం కేసులో వారికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రెండు రోజుల క్రితమే ఇబ్రహీంపట్నం కేసులోనూ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. తాజాగా రెండో కేసులో కూడా బెయిల్ మంజూరు కావడంతో జోగి సోదరులు శుక్రవారం జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా జోగి రమేశ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తమపై అక్రమ కేసులు బనాయించి రాజకీయంగా వేధించడమే లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. 83 రోజుల పాటు తనను, తన సోదరుడిని జైలులో ఉంచి నరకం చూపించారని, ఉద్దేశపూర్వకంగానే వివిధ జైళ్లకు తిప్పుతూ మానసికంగా కుంగదీయాలని చూశారని ఆయన వాపోయారు.తాను ఏ తప్పూ చేయలేదని, నిజానిజాలు తేలాలంటే తనకు నార్కో అనాలసిస్ లేదా లై డిటెక్టర్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో కుట్ర కోణం దాగి ఉందని, అందుకే దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని కోరుతూ తాను ఇదివరకే హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. తాను గతంలోనే సీబీఐ విచారణకు సిద్ధమని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తాను నిర్దోషినని నిరూపించుకోవడానికి సిద్ధమన్నారు.'నేను ఏ తప్పూ చేయలేదని బెజవాడ దుర్గమ్మ సాక్షిగా ప్రమాణం చేస్తాను. శనివారం అమ్మవారి ఆలయానికి వెళ్లి నా నిజాయితీని చాటుకుంటాను. చర్చకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కూడా కోరుతున్నాను' అని పేర్కొన్నారు. ఎన్ని కేసులు పెట్టినా వైసీపీ నేతలు భయపడరని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## రెడ్ బుక్ లో జనసేన నేతల పేర్లు కూడా ఉన్నాయి: శైలజానాథ్

రెడ్‌బుక్ అరాచకాల వల్లే ఏపీకి పెట్టుబడులు రాలేదన్న శైలజానాథ్

దావోస్ వెళ్లి ఖాళీ చేతులతో తిరిగి వచ్చారని ఎద్దేవా

పోలీసు శాఖ పూర్తిగా నిర్వీర్యమైపోయిందని విమర్శ

రాష్ట్రంలో రెడ్‌బుక్ అరాచకాల వల్లే ఆంధ్రప్రదేశ్?కు పెట్టుబడులు రావడం లేదని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ తీవ్ర విమర్శలు చేశారు. రెడ్‌బుక్‌లో జనసేన నేతల పేర్లు కూడా ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే, ఎల్లో మీడియా సీఎం చంద్రబాబు, నారా లోకేశ్ లకు భజన చేస్తోందంటూ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి అబద్ధాలను ప్రజలు ఇప్పుడు స్పష్టంగా గుర్తిస్తున్నారని ఆయన అన్నారు. తాజాగా మీడియాతో మాట్లాడిన సాకే శైలజానాథ్ సీఎం చంద్రబాబు దావోస్ పర్యటనపై తీవ్రంగా స్పందించారు. దావోస్ వెళ్లి ఖాళీ చేతులతో తిరిగి వచ్చారని, అప్పు చేసి పప్పుకూడు తిన్నట్లుగా చంద్రబాబు పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. స్పెషల్ ఫ్లైట్లలో వెళ్లి రావడం తప్ప దావోస్ పర్యటనలో చంద్రబాబు సాధించింది ఏమీ లేదని విమర్శించారు. ట్రంప్?తో ఫోటో దిగేందుకు చంద్రబాబు ప్రయత్నించారని, ప్రజలను మభ్యపెట్టేందుకు మరోసారి డబ్బా కొట్టేందుకు సిద్ధమవుతున్నారని ఎద్దేవా చేశారు. అందరినీ ట్రంప్ భయపెడితే, చంద్రబాబుతో ఫొటో దిగేందుకు మాత్రం ట్రంప్ భయపడ్డారట అంటూ వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు.ఏపీ బ్రాండ్ ఇమేజ్?ను రెడ్?బుక్ ద్వారా పూర్తిగా నాశనం చేశారని సాకే శైలజానాథ్ ఆరోపించారు. రెడ్‌బుక్ అరాచకాల కారణంగానే రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదని స్పష్టం చేశారు. దావోస్ నుంచి జీరోలుగా తిరిగి వచ్చామని చంద్రబాబు, లోకేశ్ బహిరంగంగా అంగీకరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు ఎమర్జెన్సీ తరహా పాలన కొనసాగిస్తున్నారని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగులకు ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అబద్ధాలు చెప్పడం మానుకోవాలని చంద్రబాబుకు హితవు పలికారు.వైసీపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పరుగులు పెట్టాయని పేర్కొన్న సాకే శైలజానాథ్, చంద్రబాబుకు అసలు బ్రాండ్ అనేదే లేదన్నారు. సోషల్ మీడియాలో లైక్ లేదా కామెంట్ చేసినా ప్రభుత్వం సహించలేకపోతోందని విమర్శించారు. కూటమి పాలనలో పోలీసు శాఖ పూర్తిగా నిర్వీర్యం అయిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## టీ హబ్‌పై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

**టీ హబ్‌ను స్టార్టప్ కేంద్రంగానే కొనసాగించాలని సీఎం ఆదేశం**

**ప్రభుత్వ ఆఫీసులను తరలిస్తున్నారన్న వార్తలపై స్పందించిన రేవంత్ రెడ్డి**

**అమెరికా పర్యటన నుంచే సీఎస్‌కు ఫోన్ చేసి సూచనలు**

టీ హబ్‌లో ఇతర కార్యాలయాలు వద్దని స్పష్టం చేసిన సీఎం

టీ హబ్‌ను ఒక ప్రత్యేక స్టార్టప్ కేంద్రంగానే కొనసాగించాలని, అందులోకి ప్రభుత్వ కార్యాలయాలను తరలించవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అద్దె భవనాల్లో ఉన్న కొన్ని ప్రభుత్వ ఆఫీసులను టీ హబ్‌కు మారుస్తున్నట్లుగా వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు.ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఈ విషయంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుకు ఫోన్ చేసి మాట్లాడారు. టీ హబ్‌ను స్టార్టప్?ల కోసం ఒక ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్‌కు కేంద్రంగా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. దాని స్వరూపాన్ని మార్చేలా ఇతర కార్యాలయాలను ఏర్పాటు చేసే ఆలోచనలుంటే వెంటనే విరమించుకోవాలని ఆదేశించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.